# ఉద్యాన డిప్లొమా ప్రవేశము కొరకు మార్గదర్శక సూత్రాలు

2020-2021

హెల్ప్ డెస్ నెం: 8333981354 / 9652456779

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయము
విశ్వవిద్యాలయ పరీక్షల కేంద్రము
ములుగు (గ్రామము మరియు మండలము), సిద్ధిపేట్ జిల్లా – 502 279.

## ఉపోద్ఘాతం

తెలంగాణలో నున్న ఉద్యాన కళాశాలలన్నియు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయానికి అనుబంధమై ఉద్యాన విషయాలలో డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, డాక్టరేట్ డిగ్రీలు ఇచ్చుచున్నది. గ్రామ సీమలలో నివసించే యువతి, యువకులు వారి స్వయం ఉపాధి కల్పించుకోవాలనే ఉద్దేశంతోను, వారు కాలేజీలలో చేరి డిగ్రీలు చదవలేరనే ఉద్దేశంతో వారికి ఉద్యాన పరిజ్ఞానంలో శిక్షణనివ్వడానికి గాను పాలిటెక్నిక్‌లను ఏర్పాటు చేయడమైనది. అదీకాక ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో వ్యవసాయ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో పనిచేయడానికి సిబ్బంది అవసరం ఎంతైనా ఉంది. ఈ అవసరానలన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఆదిలాబాద్ జిల్లా, దసనాపూర్ ఉద్యాన పరిశోధన స్థానం లోను, కరీంనగర్ జిల్లా, రామగిరిఖిల్లాలో రెండవ ఉద్యాన డిప్లొమా కోర్సు ప్రారంభించడమైనది.

ఈ విధంగా ఇప్పటి వరకు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లొమా కోర్సును ప్రారంభించబడినవి.

**విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్‌లు (తెలుగు మీడియం మాత్రమే)**

| క్రమ సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | సీట్ల సంఖ్య |
|---|---|---|---|---|
| 1. | ఉద్యాన పాలిటెక్నిక్ | దసనాపూర్ | ఆదిలాబాద్ | 25 |
| 2. | ఉద్యాన పాలిటెక్నిక్ | రామగిరిఖిల్లా | కరీంనగర్ | 25 |
| | | | **మొత్తం సీట్లు** | 50 |

1. **అర్హత :**

ఎ. తెలంగాణలోని అభ్యర్థులు వారి పది సంవత్సరముల చదువు కాలంలో కనీసం నాలుగు సంవత్సరములు గ్రామీణ ప్రాంతాలలోని (నాన్ మునిసిపల్ పరిధి) పాఠశాలలో చదివిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలి. దీనికిగాను దరఖాస్తు ఫారానికి జతపరచబడిన ఫారం – 1 పూర్తి చేయని దరఖాస్తులను తిరస్కరించబడును.

బి. పదవ తరగతి, దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు. పదవ తరగతి కంపార్ట్‌మెంట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు కూడా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. **ఇంటర్మీడియెట్ పాసైనవారు దానికంటే పై చదువులు చదివిన వారు అర్హులు కారు.**

సి. అభ్యర్థులు పదవతరగతి లేదా తత్సమాన పరీక్ష యందు కనీసం 5.0 గ్రేడు పాయింట్ ఏవరేజ్ (హిందీతో కలిపి) అర్హత గ్రేడు పాయింట్, యస్. సి., యస్.టి., పి.హెచ్ అభ్యర్థులకు 4.0 గ్రేడు పాయింట్ (హిందీతో కలిపి) పొంది ఉండవలయును.

## 2. ఎంపిక విధానము :

(ఎ) గ్రేడు పాయింట్ ఆవరేజ్ ప్రకారం విద్యార్థి యొక్క ఎంపిక నిర్ణయించబడును.

(బి) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులు సమానమైన గ్రేడ్ పాయింట్ ఆవరేజ్ వస్తే వారికి సబ్జెక్టులలో వచ్చిన గ్రేడ్ పాయింట్ ప్రకారం ఈ క్రింది విధముగా అభ్యర్థుల ఎంపిక జరుపబడును.

(1) సమాన గ్రేడ్ పాయింట్ ఏవరేజ్ వచ్చినపుడు మొదట సైన్సులోను, తరువాత గణితం, ఇంగ్లీషు, తెలుగు, సోషల్ మరియు హిందీలో ఉండే గ్రేడ్ పాయింట్లను బట్టి నిర్ణయించబడును.

(2) అప్పటికీ సమాన గ్రేడ్ పాయింట్ ఉన్నచో అభ్యర్థి యొక్క పుట్టిన తేదీని ప్రాతిపదికగా పరిగణించబడును.

(3) 2011 సం. అంతకంటే ముందు ఉత్తీర్ణులైన అభ్యర్థుల విషయంలో వారి మార్కులను ప్రస్తుతం అమలులో ఉన్న గ్రేడు పాయింట్ ఏవరేజికి మార్చబడి ఎంపిక జరుపబడును.

## 3. వయస్సు :

డిప్లొమా కోర్సులో చేరబోవు అభ్యర్థికి 31.08.2020 నాటికి 15-25 సంవత్సరముల మధ్య వయస్కుడై ఉండాలి. (31.08.1995 తరువాత మరియు 31.08.2005 లోపు జన్మించినవారై ఉండాలి).

## 4. రిజర్వేషన్లు :

ఎ) వెనుకబడిన తరగతుల వారికి 29 శాతం సీట్లను ఈ క్రింది విధంగా కేటాయించడమైనది

| | | | | | |
|---|---|---|---|---|---|
| వర్గము | - | ఎ | - | 7 | శాతము |
| వర్గము | - | బి | - | 10 | శాతము |
| వర్గము | - | సి | - | 1 | శాతము |
| వర్గము | - | డి | - | 7 | శాతము |
| వర్గము | - | ఇ | - | 4 | శాతము |

బి) షెడ్యూలు కులాల (యస్.సి) అభ్యర్థులకు 15 శాతం సీట్లు కేటాయించబడినవి

సి) షెడ్యూలు తెగల (యస్.టి) వారికి 6 శాతం సీట్లు కేటాయించబడినవి

డి) స్త్రీలకు 33 1/3 శాతం సీట్లు కేటాయించబడినవి

ఇ) స్వాభావికమైన అంగవైకల్యము (Physically Challenged) కలవారికి OC, BC, SC, STలకు విడివిడిగా కేటాయించబడిన సీట్లు 3 శాతం

ఎఫ్) ఎక్స్ సర్వీస్‌మెన్, డిఫెన్స్ వ్యక్తులతో పాటు బార్డర్ సెక్యూరిటీ ఫోర్సు, కేంద్ర రిజర్వు పోలీస్ దళం మొదలగు వారి పిల్లలకు, వారి తల్లి దండ్రులు తెలంగాణ ప్రాంతంలో 5 సంవత్సరములు నివాసమున్న వారికి కేటాయించబడిన సీట్లు 2 శాతం

జి) నేషనల్ కేడెట్ కార్ప్స్ (ఎన్.సి.సి.) 1 శాతం

హెచ్) క్రీడలు 1/2 శాతం

**5. ప్రాంత ప్రాతిపదికన ప్రాంతాల వారిగా రిజర్వు చేయబడిన సీట్లు :**

పాలిటెక్నిక్‌లలో 100 శాతం సీట్లు లోకల్ ప్రాంతం వారికి కేటాయించబడును.

**6. ఫీజులు :**

పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందిన వారు రూ. 17,505/- (రమారమి) మొదటి సెమిష్టర్ కొరకు చెల్లించవలెను మరియు హాస్టలు ప్రవేశము కొరకు రూ.6650/- ధరావత్తు చెల్లించవలయును.

**7. కోర్సు కాలపరిమితి :**

ఉద్యాన కోర్సు రెండు సంవత్సరములుండును. ప్రతి సంవత్సరములో రెండు సెమిస్టర్లు ఉండును. నాలుగు సంవత్సరముల కాలపరిమితిలో కోర్సు పూర్తి చేయవలయును.

**8. పాఠ్యాంశములు మరియు భాష :**

(i) చదవవలసిన కోర్సులు, సిలబసు, నిబంధనలు, అకడమిక్ కౌన్సిల్ నిర్ణయించిన విధంగా వుండును.

(ii) ఉద్యాన కోర్సులు తెలుగు మీడియంలో బోధించబడును.

**9. హాస్టల్ వసతి:**

ఈ కోర్సులో ప్రవేశము పొందిన వారికి హాస్టల్‌లో వసతి ఉన్నంత మేరకు మాత్రమే రూములు ఇవ్వబడును.

**10. జతపరచవల్సిన ధృవ ప్రతములు:**

ప్రవేశము కొరకు దరఖాస్తు చేయువారు తమ దరఖాస్తుకు ఈ దిగువ తెలుపబడిన ధృవ పత్రముల నకలు ప్రతులను జతపర్చాలి.

(i) 2020 మే / జూన్ నెలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ హాల్‌టికెట్ నకలు కాపీని జతపర్చవలెను.

(ii) బ్యాంకు నుండి తీసిన ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్ట్

(iii) పదవతరగతి పాస్ సర్టిఫికేట్ కాని దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత ధృవ పత్రము

(iv) వెనుకబడిన తరగతులు, ఎస్.సి. లేక ఎస్.టి. తరగతులకు చెందిన వారైతే, అందుకు సంబంధించిన కుల ధృవీకరణ పత్రము జతపరచాలి. ఈ కోటాల క్రింద దరఖాస్తు చేసినవారు, తత్సంబంధిత ప్రభుత్వ డైరక్టేరేట్ వారు ధృవీకరించిన పిదప ప్రవేశ పత్రం జారీ చేయబడును.

(v) దరఖాస్తు ఫారంలో 12వ కాలంకు అవసరమైన బోన్‌ఫైడ్ స్టడీ సర్టిఫికేట్స్ జతపర్చాలి.

**గమనిక:** గుర్తింపు పొందిన విద్యా సంస్థలో వేరు వేరుగా అద్యయనం చేసిన విద్యార్థులు ఆయా సంబంధిత విద్యా సంస్థల అధిపతుల నుండి జారీ చేయబడిన ధృవీకరణ పత్రాన్నే జతపర్చాలి.

(vi) గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన వారి ధృవ పత్రము (ఫారం-1)

(vii) పదవ తరగతి చదివిన పాఠశాల నుండి బదిలీ పత్రం (Transfer Certificate)

(viii) స్వాభావికమైన ప్రతిబంధకముకలవారైతే (PH) ఆ ధృవీకరణ పత్రం

(ix) ఎక్స్‌సర్వీస్‌మెన్ / సర్వీస్ మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రం
(x) ఎన్.సి.సిలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం
(xi) క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం (రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే)
(xii) ర్యాగింగ్ నిమిత్తం తల్లిదండ్రుల నుండి హామి పత్రం (ఫారం-2)
(xiii) ఆదాయ ధృవీకరణ పత్రం

11. అడ్మిషన్ జరిగే సమయంలో ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి.
అడ్మిషన్‌కై ఎంపిక చేయబడిన అభ్యర్థులు అడ్మిషన్ సమయంలో ఈ క్రింది ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి.

i. చదివిన పాఠశాల నుండి ధృవీకరణ పత్రం
ii. పదవతరగతి చదివిన పాఠశాల నుండి బదిలీ పత్రం (Transfer Certificate)
iii. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారు జారీ చేసిన ఉత్తీర్ణత పత్రం
iv. కుల ధృవీకరణ పత్రం
v. స్వాభావికమైన ప్రతిబంధకముకలవారైతే (PH) ఆ ధృవీకరణ పత్రం
vi. ఎక్స్ సర్వీస్ మెన్ / సర్వీస్ మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణపత్రం
vii. ఎన్.సి.సిలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం
viii. క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం (రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే)
ix. ఆదాయ ధృవీకరణ పత్రం

12. దరఖాస్తు ఫారంను సంపూర్ణంగా పూరించి, ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్టు రూ.1100/- ఎస్.టి, ఎస్.సి., పి.హెచ్ **అభ్యర్థులైతే రూ.600/- Comptroller, SKLTSHU, Mulugu (V&M), Siddipet Dist – 502 279 పేరున ఏదైన జాతీయ బ్యాంకు నుండి తీసుకొని దరఖాస్తు ఫారంనకు జత చేసి Registrar,SKLTSHU, Administrative Office, Mulugu (V&M), Siddipet Dist – 502 279 పేరున రిజిష్టర్డ్ పోస్టు / స్పీడ్ పోస్టులో నిర్ధిష్ట సమయంలోపల విశ్వవిద్యాలయానికి అందేటట్లు పంపించాలి.**

13. నిర్ధిష్ట సమయంలో విశ్వవిద్యాలయానికి చేరని దరఖాస్తు ఫారాలు గానీ, తపాలా జాప్యం వలన ఆలస్యముగా చేరు దరఖాస్తులు గానీ ఎట్టి పరిస్థితులలో అంగీకరించబడవు.

14. అవసరమైన ధృవీకరణ పత్రాలను జతపరచని ఎడల దరఖాస్తు ఫారాలు నిరాకరించబడును.

15. అన్ని అడ్మిషన్లు తాత్కాలికంగా పరిగణించి, తదుపరి పరిశీలన చేస్తారు. ఏ సమయంలోనైన అభ్యర్థుల తల్లిదండ్రులు / సంరక్షకుడు ఇచ్చిన సమాచారం సరైనది కాదని గానీ లేక తప్పుడు సమాచారం అయి, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న ఎడల చెల్లదని నిర్ణయించినట్లైతే అట్టి విద్యార్థుల అడ్మిషన్లు రద్దు చేయబడును.

16. ర్యాగింగ్ (తోటి విద్యార్ధులను అవమానించడం, బాధించడం వగైరా) నేరము మరియు నిషేధము. దీనికి పాల్పడిన వారు శిక్షార్హులు. స్కాలర్‌షిప్పు, ఇతర వసతులు జారీ చేయకుండట, ఏదైన సంఘటనలో పాల్గోన నివ్వకపో వుట,పరీక్షా ఫలితములు ఆపుచేయుట, హాస్టలు నుండి గానీ, మెస్ నుండి గానీ తాత్కాలికంగా, శాశ్వతముగా గానీ నిషేధము వంటివి కూడా ఉండును.

17. విశ్వవిద్యాలయం విద్యార్ధులకు విద్యను నేర్పుటకు, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు చేపట్టుటకు నిర్దేశించబడినది కాబట్టి ఉద్యాన విశ్వవిద్యాలయం కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్ధులకు ఉపాధి కల్పించే హామీని ఇవ్వడం లేదు.

18. ప్రకటన (నోటీస్) ఇవ్వకుండ నిబంధనలను మార్చడం గానీ, రద్దు చేయటం కానీ చేసే అర్హత విశ్వవిద్యాలయానికి రిజర్వు చేయబడినది.

గమనిక:

- తెలంగాణా ప్రభుత్వ నియమ నిబంధనలను ఎప్పటికప్పుడు అమలు చేయబడును.
- ఫీజు ఒకసారి చెల్లించిన తరువాత తిరిగి వాపసు ఇవ్వబడదు. ఒకవేల అభ్యర్ధి తన అడ్మిషన్‌ను రద్దు చేసుకున్న యెడల ఫీజు కూడా చెల్లించవలెను.
- అభ్యర్ధి కౌన్సిలింగ్‌కు తన సొంత ఖర్చులతో హాజరు కావాలి.
- తల్లి కాని, తండ్రి కాని లేక సంరక్షకుడు కాని అభ్యర్ధితో కౌన్సిలింగ్‌కు హాజరు కావచ్చును.
- కౌన్సిలింగ్‌లో సీటు లభ్యమయితే వెంటనే ఫీజు మరియు ఒరిజినల్ సర్టిఫికెట్స్ సమర్పించాలి.

**Dr. A. Bhagwan**
**Registrar**